విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 222 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-




## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

-నేడు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా
- తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు

-హైదరాబాద్
కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక సోమవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నది. బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తున్నది. ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వేదిక విజ్ఞప్తి చేసింది. కార్మిక, రైతు,

-మిగతా 3 లో

## అణు చట్టాల సవరణ

- మోడీ విదేశీ పర్యటన నేపథ్యంలో కేంద్రం ప్రకటన
- అమెరికా, ఫ్రాన్స్ కంపెనీలకు ఆమోదం



న్యూఢిల్లీ
అణు బాధ్యతా చట్టాన్ని, అణు ఇంధన చట్టాన్ని సవరిస్తానని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం అమెరికా, ఫ్రాన్స్ పర్యటనకు బయలుదేరుతున్న నేపథ్యంలో

-మిగతా 3 లో

## సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

- షరతులు లేకుండా పండిన కందులను కొనుగోలు చేయాలి
- సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
- బీఆర్ఎస్‌ది జగమంత పాలన.. కాంగ్రెస్‌ది సగమంత పాలన
- ఎన్నికల ముందు హామీల కోతలు..
- ఎన్నికల తర్వాత వాగ్దానాల అమలులో కోతలు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



-సిద్దిపేట
48 గంటల్లో కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు ఇస్తున్నామని బోగస్ మాటలు మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. చేతలు మాత్రం చేదుగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్ల కొనుగోలుకు రావలసిన రూ 432 కోట్ల బోనస్‌ను వెంటనే రైతుల అకౌంట్‌లో జమ చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్

-మిగతా 3 లో

# దక్షిణాది రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు

### పీవీకి కాంగ్రెస్ చాలా చేసింది

- అన్నింటా ఆయన పెత్తనాన్నే కోరుకుంటున్నారు
- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన సరికాదు
- కాంగ్రెస్‌పార్టీగా మేమూ, మా ఆలోచనలు మారాలి
- కేరళ మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్
'ఒకే వ్యక్తి–ఒకే పార్టీ' అనేదే ప్రధానమంత్రి నరేంద్రమోడీ రహస్య అజెండా అనీ, దానికే ఆయన 'ఒకేదేశం–ఒకే ఎన్నిక' అని పేరు పెట్టుకున్నారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. వార్డు, సర్పంచ్ ఎన్నికలు మొదలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు మొత్తంగా ఆయన పెత్తనాన్నే కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కూడా ప్రధాని మోడీ వస్తున్నారంటే దేశంలో రాజకీయ పరిస్థితులు ఏ దిశగా సాగుతున్నాయో అర్థమవుతున్నదని చెప్పారు. దేశంలో కుటుంబ నియంత్రణ పాటించాలని నిబంధన విధించింది కేంద్ర ప్రభుత్వమేననీ, దాన్ని సమర్థవంతంగా

-మిగతా 3 లో



## ఎంఐఎం ఎఫెక్ట్

- ఢిల్లీ అసెంబ్లీకి రెండు స్థానాల్లో పోటీ
- మైనారిటీ ప్రజల ఓట్లను చీల్చిన పతంగి
- ముస్తాఫాబాద్‌లో బీజేపీ విజయానికి బాటలు
- ఓఖ్లాలో ఆప్ మెజారిటీకి గండి

న్యూఢిల్లీ :
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్‌లు వేర్వేరుగా పోటీ చేయటం బీజేపీ విజయానికి చాలా చక్కగా కలిసి వచ్చింది.

-మిగతా 2 లో



## మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా

- ఈశాన్య రాష్ట్రంలో కీలక పరిణామం
- రెండేండ్లుగా కొనసాగుతున్న హింస బీరెన్ సింగ్ మెడకు
- ఆడియో క్లిప్‌ల వ్యవహారం
- భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉండాలి
- కేంద్ర హౌంమంత్రిత్వ శాఖ ఆదేశాలు

ఇంఫాల్
ఢిల్లీలో బీజేపీ గెలిచినా.. ఇంతవరకూ సీఎం అభ్యర్థిని ఖరారు చేయలేదు. మరోవైపు, మణిపూర్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్నది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

-మిగతా 3 లో

# కాంగ్రెస్ కులగణన తప్పుల తడక



- బీసీల జనాభాను కావాలనే తగ్గించారు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి
- నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడకని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఆరోపించారు. ఎన్నికల ముందిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కేందుకే బీసీల జనాభాను తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై తమ పార్టీ శాసనసభ, శాసనమండలిలో నిరసన తెలిపిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బలహీన వర్గాలు

-మిగతా 3 లో




## కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

- మోడీ అమెరికా టూర్ తర్వాతే అంటూ అధిష్టానం సంకేతాలు
- కుర్చీ కోసం పెరుగుతున్న పోటీ
- టెన్షన్‌లో ఆశావహులు

న్యూఢిల్లీ
ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుపై కసరత్తు చేస్తోంది. అయితే ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్న నేతల సంఖ్య పెరిగిపోతోంది. కొందరు సిట్టింగ్ ఎంపీలు కూడా సీఎం పదవిపై కన్నేశారు. అయితే ఎన్నికైన శాసనసభ్యుల్లో ఎవరో ఒకరిని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడానికే బీజేపీ కేంద్ర

-మిగతా 3 లో




## ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు

- 31 మంది మావోయిస్టులు ఇద్దరు జవాన్లు మృతి
- బీజాపూర్ అడవుల్లో భీకర యుద్ధం
- వివరాలు వెల్లడించిన బస్తర్ ఐజీ సుందర్‌లాల్

చర్ల
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, నారాయణపూర్‌లను ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులోని ఇంద్రావతి జాతీయ ఉద్యానవనం ప్రాంతంలోని దండకారణ్యంలో ఆదివారం మావోయిస్టులు, పోలీసులకు మధ్య

-మిగతా 3 లో

# కరేబియన్ సముద్రంలో భారీ భూకంపం..




హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
కరేబియన్ సముద్రంలో భారీ భూకంపం వచ్చింది. హొండురస్‌కు ఉత్తరాన రిక్టర్‌స్కేల్‌పై తీవ్రత 7.6గా నమోదైంది. కొలంబియా, కోస్టారికా, నికరగువా, క్యూబా దేశాలపై దీని ప్రభావం కనిపించింది. అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే సంస్థ సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ప్రధాన భూభాగంపై దీని ప్రభావం ఉండదని తెలిపింది. క్యూబా తీరంలోని కొన్ని ప్రాంతాల్లో 1-3 మీటర్ల ఎత్తు వరకు అలలు ఎగిసిపడే అవకాశం ఉందని అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది.

# తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాలేదు: పీసీసీ చీఫ్



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
తెలంగాణలో అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు కలలు కంటున్నారని, కానీ అవి పగటి కలలేనని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పలువురు తెలంగాణ బీజేపీ నేతలు స్పందిస్తూ.. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. వారి వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఢిల్లీ ఎన్నికలు, తెలంగాణ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని ఆయన అన్నారు. ఢిల్లీలో ఎన్నికల ఫలితాలను చూసి బీజేపీ నాయకులు ఆనందిస్తున్నారని, కానీ మన రాష్ట్రంలో ఎప్పటికీ గెలవలేరన్నారు. ఢిల్లీ ఎన్నికలను పోల్చుతూ ఇక్కడి బీజేపీ నేతలు ఆనందపడటం విడ్డూరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి కారణమన్నారు.

# టిక్ టాక్ కొనుగోళ్లపై స్పందించిన ఎలాన్ మస్క్..!




వాషింగ్టన్ ప్రజా స్వేచ్ఛ
ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌పై అమెరికాలో నిషేధం ముప్పు పొంచి ఉన్న సంగతి తెలిసిందే. దీని నుంచి తప్పించుకునేందుకు అమెరికాలోని టిక్‌టాక్ కార్యకలాపాలను ప్రపంచకుబేరుడు 'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్‌కు విక్రయించాలని యోచిస్తునట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మస్క్ దీనిపై స్పందించారు. దాన్ని కొనుగోలు చేసే యోచనలో తాను లేనని స్పష్టం చేశారు. గత నెలలో ఓ వీడియోలో ఆయన ఈవిషయాన్ని వెల్లడించారు. అయితే జర్మనీకి చెందిన ఓ వార్తా సంస్థ తాజాగా బయటపెట్టింది.

# విషాదం.. డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోయాడు

హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
అప్పటి వరకు స్నేహితులతో ఉత్సాహంగా గడిపిన యువకుడు ఒక్కసారిగా కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన కర్నూలు జిల్లా ఆదోని మండలం కుప్పగల్లులో జరిగింది. వీరేశ్ అనే యువకుడు బంధువుల పెళ్లికి వెళ్లాడు. స్నేహితులతో కలిసి డ్యాన్స్ చేస్తుండగా కుప్పకూలిపోయాడు. తోటి స్నేహితులు వీరేశ్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు రావడం వల్లే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.

# గాజాకు కరవు తప్పినట్లే.

## -ఐరాస మానవతా విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్



జెనీవా ప్రజా స్వేచ్ఛ
ఇజ్రాయిల్ భీకర దాడులతో గాజాలోని జనాభాలో సగం మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఎట్టకేలకు గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో అక్కడి పరిస్థితుల్లో కొంత మార్పు కనిపిస్తోంది. ఇప్పటికే లక్షలాది మంది నిరాశ్రయులు స్వస్థలాల బాటపట్టారు. పెద్ద ఎత్తున సహాయ సామగ్రి గాజాలోకి ప్రవేశి స్తోంది. దీంతో స్థానికంగా కరవు దాదాపు తగ్గు ముఖం పట్టిందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవతావాద విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్ వెల్లడించారు. శాంతి ఒప్పందం అమలులో అవాంతరాలు ఎదురైతే మాత్రం సమస్య పునరావతం కావొచ్చని హెచ్చ రించారు. 20 లక్షలకుపైగా ఉన్న జనాభాకు మరిన్ని ఆహార, వైద్య సరఫరాలు అవసరం. ఆస్పత్రులు, పాఠశాలలు, నివాసాలనే తేడా లేకుండా భవనాలన్నీ నేలమట్టమైన నేపథ్యంలో.. నిరాశ్రయులకు టెంట్ల వంటి తాత్కాలిక ఆవాసాలు అందించాలి. కాల్పుల విరమణ ఉల్లంఘనకు గురైతే మాత్రం మళ్లీ కరవు పరిస్థితులు ఏర్పడతాయి. ప్రస్తుత శాంతి ఒప్పందం అనేక మంది ప్రాణాలను కాపాడింది. హమాస్, ఇజ్రాయిల్‌లు దీనికి కట్టుబడి ఉండాలి" అని ఫ్లెచర్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. గాజాలో రెండు రోజుల పాటు పర్యటించిన ఫ్లెచర్ అక్కడి దుస్థితిని వివరించారు. "బాంబు దాడులతో గాజా శిథిలాల కుప్పగా మారింది. ఇప్పుడిప్పుడే ఇండ్ల కు చేరుకుంటున్న ప్రజలు.. శిథిలాల్లో తమవారి మ ృతదేహాల కోసం అన్వేషణ చేపడుతున్నారు. శవాల కోసం శునకాలూ తచ్చాడుతున్నాయి. అదంతా ఓ హారర్ సినిమాలా ఉంది. కిలోమీటర్ల మేర ఇదే దుస్థితి. అవన్నీ చూస్తుంటే హ దయం ద్రవించింది" అని స్థానిక పరిస్థితులను కండ్లకు కట్టారు. ఇదిలా ఉండగా.. గత నెల 19న కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 12 వేలకుపైగా సహాయ ట్రక్కులు గాజాలోకి ప్రవేశించినట్టు ఐరాస మానవతా విభాగం వెల్లడించింది.

# అమాయక ప్రజలు చనిపోవడం ఆగాలి

## -పుతిన్ కోరుకుంటున్నది ఇదే : ట్రంప్



వాషింగ్టన్ ప్రజా స్వేచ్ఛ
యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆగాలని పుతిన్ కోరుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. తాను ఇటీవల రష్యా అధ్యక్షుడితో సంభాషించిన ఫోన్‌కాల్ వివరాలను ట్రంప్ తాజాగా వెల్లడించారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో న్యూయార్క్ పోస్టు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ వివరాలు వెల్లడించారు. "ప్రజలు చనిపోవడం ఆపాలని ఆయన అనుకొంటున్నారు. మరణించిన వారంతా యువత, మంచివాళ్లు. వారు మీ పిల్లల్లాంటి వారే. అకారణంగా లక్షల మంది చనిపోయారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అలాగే, ఒక వేళ తాను 2022 సమయంలోనే అధ్యక్షుడిగా ఉండి ఉంటే.. ఈ యుద్ధం ఎప్పటికీ జరిగేది కాదన్నారు. అలాగే, తనకు రష్యా అధినేతతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తు చేశారు. "నాకు పుతిన్‌తో సత్సంబంధాలున్నాయి. దేశానికే బైడెన్ ఓ అవమానం" అని వ్యాఖ్యానించారు.

అదేవిధంగా, ఇరాన్ విషయాన్ని ట్రంప్ ప్రస్తావిస్తూ.. తాను సైనిక చర్యల కంటే చర్చలకే అధిక ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ఇరాన్‌తో నాన్ న్యూక్లియర్ ఒప్పందం చేసుకోవాలని అనుకొంటున్నట్లు వెల్లడించారు. బాంబు దాడుల కంటే దీనిని తాను ఇష్టపడతానని చెప్పారు. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ట్రంప్ ప్రతిపాదించారు. అయితే, కీవ్ ఆధీనంలో అరుదైన ఖనిజాలను దీని కింద అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. ఈవారం మ్యూనిచ్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో భేటీ కానున్నారు. ఈ భేటీలో ట్రంప్ ప్రతిపాదనపై స్పష్టత రానుంది.

'ప్రెసిడెంట్ మస్క్'.. టైమ్ మ్యాగజైన్ కవర్ పేజీ
ప్రపంచ బిలీయనర్ ఎలాన్ మస్క్‌ను అమెరికా అధ్యక్షుడిగా పేర్కొంటూ టైమ్ మ్యాగజైన్ ఓ కవర్ పేజీని ప్రచురించడం సంచలనంగా మారింది. ఓవల్ ఆఫీస్‌లోని అమెరికా అధ్యక్షుడి స్థానంలో మస్క్ కాఫీ కప్‌తో కూర్చొని ఉన్నట్లుంది. అలాగే, "ఇన్‌సైడ్ ఎలాన్ మస్క్ వార్ ఆన్ వాషింగ్టన్" అనే పేరుతో కవర్ పేజీ కథనం రాసింది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటి నుంచి ఇప్పటి వరకు ట్రంప్ కోసం మస్క్ చేసిన కృషిని, ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వానికి అందిస్తున్న సహకారాన్ని వివరించింది. దేశంలో ఉన్న మిలియన్ల మంది ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తు మస్క్ దయపై ఆధారపడి ఉందని టైమ్ తన కథనంలో తెలిపింది. మస్క్ ట్రంప్‌నకు తప్ప మరెవరికీ జవాబుదారీగా వ్యవహరించరని పేర్కొంది. తన అజెండాకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండేలా మస్క్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని, ఈ నేపథ్యంలోనే యుఎస్ఎయిడ్‌ను మూసివేయించారని పత్రిక విమర్శించింది. కాగా, టైమ్ మ్యాగజైన్ మస్క్‌ను కవర్‌పేజీపై ప్రచురించడం ఇది రెండోసారి. గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు కీలకపాత్ర పోషించారని చెబుతూ మస్క్‌ను 'కింగ్ మేకర్'గా పేర్కొంది. 'సిటిజన్ మస్క్: ఆయన చేయవలసిన జాబితాలో తరువాత ఏంటి?' అనే టైటిల్‌తో కవర్ పేజీని ప్రచురించింది.

అయితే, ట్రంప్ కథనంపై ట్రంప్ వ్యంగ్యంగా స్పందించారు. 'టైమ్ మ్యాగజైన్ ఇంకా నడుస్తోందా..? ఇప్పటి వరకు అది ఉన్న విషయమే నాకు తెలియదు' అని వెటకారంగా అన్నారు. అలాగే, మస్క్ అమెరికాలో జన్మించలేదు కాబట్టి ఆయన ఎప్పటికీ దేశాధ్యక్షుడు కాలేరని ట్రంప్ స్పష్టం చేశారు. తన ఆదేశాలకు అనుగుణంగానే ఎలాన్ పని చేస్తున్నారని చెప్పారు.

# యువ ఎమ్మెల్యేల సంఖ్య తగ్గింది

## - 2020లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 23 శాతం మంది ఎన్నిక
## - ప్రస్తుతం 13 శాతానికి పడిపోయిన వైనం : పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన యువ ఎమ్మెల్యేల సంఖ్య గతంతో పోలిస్తే తగ్గిపోయింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 23 శాతం మంది ఎన్నిక కాగా.. అది ఈ సారి 13 శాతానికి పడిపోయింది. పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ఈ సమాచారాన్ని వెల్లడించింది.

దీని ప్రకారం.. కొత్తగా ఎన్నికైన ఈ 13 శాతం మంది ఎమ్మెల్యేల వయసు 25-40 ఏండ్ల మధ్య ఉన్నది. గత అంసెబ్లీ ఎన్నికలతో పోలిస్తే పది శాతం తగ్గుదలను చూసింది. ఈ సారి ఎన్నికైన మొత్తం 70 మంది ఎమ్మెల్యేలలో దాదాపు సగం, అంటే 49 శాతం మంది వయసు 41-55 ఏండ్ల మధ్య ఉన్నది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సంఖ్యలో మార్పు లేదు. 56-70 ఏండ్ల మధ్య ఉన్నవారు 34 శాతం, 70ఏండ్లు పైబడినవారు నాలుగు శాతం ఉన్నారు. ఎమ్మెల్యేల సగటు వయసు 52 ఏండ్లుగా అంచనా ఉన్నది. 73 ఏండ్ల తిలక్ రామ్ గుప్తా అధిక వయస్కుడైన ఎమ్మెల్యేగా ఉన్నారు. ఉమాంగ్ బజాజ్(31) పిన్న వయస్కుడైన ఎమ్మెల్యేగా నిలిచారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 23 శాతం మంది ఎమ్మెల్యేల వయసు 25-40 ఏండ్ల మధ్య ఉన్నది. 56-70 ఏండ్ల వయసున్న ఎమ్మెల్యేల సంఖ్య 27 శాతం, 70 ఏండ్లు పైబడినవారి సంఖ్య ఒక శాతంగా ఉన్నది.

61 శాతం మంది వృత్తి రాజకీయాలు.. సామాజిక కార్యక్రమాలు
ఎన్నికైనవారిలో.. రాజకీయాలు, సామాజిక కార్యక్రమాలు తమ వృత్తి అని 61 శాతం మంది ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 49 శాతం మంది వ్యాపారం, 11 శాతం మంది లా, వ్యవసాయాన్ని తమ ప్రొఫెషన్‌గా చూపెట్టారు. ఈ సారి ఢిల్లీ అసెంబ్లీలో నిరక్షరాస్యుడైన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవటం గమనార్హం. ఐదో తరగతి వరకు చదువుకున్న రామ్ సింగ్ తక్కువ విద్యార్హత కలిగిన ఎమ్మెల్యేగా ఉన్నారు. దాదాపు 64 శాతం మంది ఎమ్మెల్యేలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

# దక్షిణాది రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు

(మొదటి తరువాయి)

అమలు చేసిన దక్షిణాదిరాష్ట్రాలను ప్రశంసించాల్సింది పోయి, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ఓట్లు, సీట్లలో కోతలు ఎలా పెడతారని ప్రశ్నించారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో మళయాళీ దినపత్రిక మాతృభూమి ఆధ్వర్యంలో ఆదివారం 'ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సు నిర్వహించారు. దీనిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ నినాదం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. సమగ్ర కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ ప్రతి దాన్నీ తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారనీ, ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని చెప్పారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలని అభిలషించారు. ప్రజలే కేంద్రాన్ని ప్రశ్నించేలా పోరాట స్ఫూర్తిని రగిలించాల్సిన అవసరం ఏర్పడుతున్నదని తెలిపారు. దీనికోసం అవసరమైతే తాను చొరవ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. బీజేపీ విషయంలో విపక్ష పార్టీలకు ఒకే అభిప్రాయం ఉన్నా, కలిసి సాగలేకపోతున్నారనీ, దీనికి పరిష్కారం ఏమిటని సభికులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ స్పందించారు. దానికోసమే ఇండియా కూటమి



ఏర్పాటు చేశామనీ, అయితే అందరూ అన్నీ కోరుకోవడం వల్లే సమస్య ఏర్పడుతున్నదని విశ్లేషించారు. దీనికి ఢిల్లీ, హర్యానా ఎన్నికలను ఉదహరించారు. హర్యానాలో కేజ్రీవాల్ కాంగ్రెస్‌ను దెబ్బతీశారనీ, ఢిల్లీలో అది ఆయనకు ప్రతికూలమై, బీజేపీ లాభపడిందని విశ్లేషించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లకు అదనంగా 50 శాతం సీట్లు పెంచాలని తాను ప్రధాని మోడీని కోరానని చెప్పారు. అలాకాకుండా జనాభా ప్రాతిపదికన సీట్లునిర్ణయిస్తే, ఇప్పుడున్న సీట్లను కూడా దక్షిణాది రాష్ట్రాలు కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లతోనే కేంద్రంలో అధికారంలోకి రావచ్చనీ, అప్పుడు దక్షిణాది అవసరం వారికి ఉండదనీ, ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషించారు. ఒకే దేశం-ఒకే ఎన్నికను కాంగ్రెస్‌పార్టీ అంగీకరించబోదని స్పష్టంచేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలని ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కుల్ని కేంద్రం లాగేసుకుంటున్నదనీ, సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నా, రాష్ట్ర యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను కూడా కేంద్రమే నియమిస్తామని ప్రతిపాదిస్తున్నదని చెప్పారు. నదుల అనుసంధానంలోనూ ఇదే విధానాన్ని కేంద్రం కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగంలో కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితాలను నిర్ణయించారనీ, కానీ ప్రధాని మోడీ మాత్రం అంతా కేంద్రం చేతిలోనే ఉండాలనుకుంటున్నారని ఆక్షేపించారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి విషయాలపై ప్రజా ఉద్యమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ సరైన గౌరవం ఇవ్వలేదని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, అదంతా బీజేపీ, నరేంద్ర మోడీ, వాట్సాప్ యూనివర్సిటీ సృష్టి అని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పీవీ నర్సింహారావుకు గ్రామ సర్పంచ్ మొదలు రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి, ఏఐసీసీ అధ్యక్షునిగా అనేక అవకాశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అధ్యక్షులుగా, కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయిపటేల్‌కు కూడా ఆర్‌ఎస్‌ఎస్ ముద్ర వేసి, తాము ఆయన వారసులం అని బీజేపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు.

## కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

(మొదటి తరువాయి)

నాయకత్వం సుముఖంగా ఉన్నదని తెలుస్తోంది. ఎంపీల్లో ఒకరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తే రెండు ఉప ఎన్నికలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంపీ పదవి కి రాజీనామా చేస్తే ఖాళీ అయ్యే స్థానానికి ఒక ఎన్నిక, ఆరు నెలల్లోగా ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి మరో ఎన్నిక అవసరమవుతాయి. న్యూఢిల్లీలో ఆప్ అగ్రనేత కేజ్రీవాల్‌ను ఓడించి జెయింట్ కిల్లర్‌గా పేరు తెచ్చుకు న్న పర్వేష్ వర్మకే ఎక్కువ అవ కాశాలు ఉన్నాయని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ వెస్ట్ ఢిల్లీ లోక్‌సభ స్థానం నుండి రెండుసార్లు విజయం సాధించారు. జాట్ కులానికి చెందిన వాడు. ఆ సమాజంలో ఆయనకు గట్టి పట్టుంది. శాసనసభ ఎన్నికల్లో జాట్లు బీజేపీకే కొమ్ము కాశారు. ఆప్ ప్రభుత్వ హయాంలో బీజేపీ శాసనస భాపక్ష నేతగా వ్యవహరిం చిన విజేందర్ గుప్తా కూడా సీఎం పదవికి పోటీ పడుతున్నారు. ఆయన రోహిణి స్థానంలో హ్యాట్రిక్ విజయం సాధించి శాసనసభలో ప్రవేశిస్తున్నారు. 'ముఖ్యమంత్రి పదవిపై ఇప్పుడే ఏమీ చెప్పలేము. పార్టీ నాయకత్వం తొందరపాటు నిర్ణయం తీసుకోదు. ప్రధాని నరేంద్ర మోడీ శు క్రవారం అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాతే ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది' అని బీజేపీ వర్గాలు తెలి పాయి. మరోవైపు అందరినీ ఆశ్చర్య పరుస్తూ కొత్త వ్యక్తిని తెర పైకి తెచ్చే అవకాశాలూ ఉన్నాయని అంటున్నారు. ఎందుకంటే బీజేపీకి ఆ చరిత్ర ఉంది.

**అమిత్ షాతో నడ్డా కీలక భేటీ..**

ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎంపికపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఢిల్లీలో భేటీ అయ్యారు.అంతకు ముందు ప్రధాని మోడీ సహా పలువురు కీలక నేతలు ఇదే అంశంపై చర్చించగా.. తాజా భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త సీఎం ఎంపిక విషయంలో అనేక సమీకరణాలను దష్టిలో ఉంచుకొని కమలనాథులు విస్త త సంప్రదింపులు జరుపుతున్నట్టు లీకులు వస్తున్నాయి. అయితే, సీఎం ఎంపిక విషయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన రాజకీయ వ్యూహం ఢిల్లీకీ మినహాయింపు కాకపోవచ్చని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

(మొదటి తరువాయి)

చేశారు. సిద్దిపేట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోనస్ డబ్బులు చెల్లించాలని, ఇతర సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అయిందని, సన్న వడ్లకు బోనస్ బోగస్, రైతు భరోసా బోగస్, పంటల బీమా బోగస్ అని అన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉత్తర కుమారుని మాటలు మాట్లాడుతున్నారని, రైతులకు క్షమాపణ చెప్పాలని, పాలాభిషేకాలు ఎందుకని ప్రశ్నించారు. గట్ల మల్యాలకు చెందిన రైతులు ఆదివారం ఉదయం తనను కలిసి బోనస్ డబ్బులు పడలేదని చెప్పడంతో తన నియోజకవర్గమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్లకు బోనస్ పడలేదన్న విషయం తెలిసిందని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వెళ్తే రైతులు, ప్రజలే అభిషేకాలు చేస్తారని ఎద్దేవా చేశారు. అలాగే, రైతులు పండించిన కందులను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయడానికి సీఎం అనుమతివ్వాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేటలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కానీ ప్రభుత్వం ఎకరాకు మూడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనన్నారు. ఎకరాకు 6 నుంచి 10 క్వింటాళ్ల వరకు కందులు పండుతాయన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కందులకు రూ 400 బోనస్ అని చెప్పిందని, మద్దతు ధర రూ 7500 ఉందని, బోనస్‌తో కలుపుకొని రూ 7900కి కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతుల పంటలను ఆన్‌లైన్ పొందుపరచకపోవడంతో కొంతమందివి మిస్ అయ్యాయని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు అని, ఈ విషయంపై ఆయన స్పందన లేదని ఆరోపించారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకే బయట అమ్ముకుంటున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

# ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు

(మొదటి తరువాయి)

జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇద్దరు జవాన్లు మృతిచెందగా, మరో ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలైనట్టు బస్తర్ ఐజీ సుందర్‌లాల్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇది రెండో భారీ ఎన్‌కౌంటర్. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా, ఆదివారం ఉదయం ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దు నేషనల్ పార్క్ కీకారణ్యంలో డీఆర్జీ, ఎస్‌టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా సుమారు 300 మంది భద్రతా బలగాలతో అడవిలో ఆదివారం తెల్లవారుజాము నుంచే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో కాల్పులు మొదలుకావడంతో భద్రతాదళాలు ప్రతిస్పందించాయి. హోరాహోరీగా సాగిన కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, మృతదేహాలను సైనికులు స్వాధీనపరచుకున్నారని సుందర్‌లాల్ తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు కూడా మృతి చెందారని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్టు చెప్పారు. చనిపోయిన సైనికుల్లో డీఆర్‌డీ హెచ్‌సీ నరేష్ ధ్రువ్, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ వాసిత్ రౌటే ఉన్నారు. గాయపడిన వారిలో డీఆర్‌జీ కానిస్టేబుల్ జగ్గు కల్ము, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ గులాబ్ మాండవి ఉన్నారు. కాగా, ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో నేషనల్ పార్క్ ఇంద్రావతి కమిటీ తోపాటు తెలంగాణ మావోయిస్టు పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 76 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్టు సమాచారం. ఛత్తీస్‌గఢ్ పోలీసులు చెబుతున్న దానిప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి మావోయిస్టుల వ్యతిరేక ఆపరేషన్లు ఊపందుకున్నాయి. భద్రతా దళాలు జరిపిన ఎన్‌కౌంటర్లలో.. ఇప్పటివరకు 219 మంది మావోయిస్టులను హతమార్చినట్టు అధికారవర్గాలు పేర్కొంటున్నాయిద

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

(మొదటి తరువాయి)

కార్మిక, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేంద్రం బడ్జెట్‌లో భారీ కోతలు పెట్టింది. ముఖ్యంగా కార్మికులకు నెలకు వేతనం రూ. 26వేలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోలేదు. ఉపాధి కూలీలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెట్టి ఆయా వర్గాలను ఉపాధికి దూరం చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించి, రైతులను కూలీలుగా మార్చేందుకు కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించింది. మైనార్టీ, దళిత, గిరిజనుల అభివృద్ధిని నిర్వీర్యం చేసేలా బడ్జెట్ కేటాయింపులు చేసింది. ఈనేపథ్యంలో బడ్జెట్‌లో సవరణలు చేయాలనే డిమాండ్‌తో నేడు మహాధర్నాకు ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపునిచ్చింది. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కేవీపీఎస్, టీజీఎస్, ఆవాజ్, తెలంగాణ వృత్తిసంఘాల సమన్వయ కమిటీ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పీఎన్ఎం, పట్నం, ఆదివాసీ గిరిజన సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ మహాధర్నా జరుగుతున్నది.

## మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా

(మొదటి తరువాయి)

చేశారు. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా, మణిపూర్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చిన ఆయన.. గవర్నర్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. అయితే ఈ నిర్ణయానికి ముందు.. బీరెన్ సింగ్ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా కలిశారు. ఇంతలో, హోం మంత్రిత్వ శాఖ అన్ని భద్రతా సంస్థలను హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశాలు జారీచేసింది.చాలా కాలంగా, బీరెన్ సింగ్ పట్ల బీజేపీ ఎమ్మెల్యేల్లో ఆగ్రహం ఉన్నది. గతేడాది అక్టోబర్‌లో మణిపూర్‌లోని 19 మంది బీజేపీ ఎమ్మెల్యేలు బీరెన్‌సింగ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి లేఖ పంపారు. ఈ లేఖపై సంతకం చేసిన వారిలో అసెంబ్లీ స్పీకర్ తోక్‌చోమ్ సత్యబ్రత సింగ్, మంత్రులు తొంగం విశ్వజిత్ సింగ్, యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ ఉన్నారు. మణిపూర్‌లో ఇంకా శాంతి ఎందుకు పునరుద్ధరించబడలేదని ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. త్వరగా పరిష్కారం దొరకకపోతే, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలనే డిమాండ్ వస్తుందని వివరించార. మణిపూర్ హింసను చల్లార్చటానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మోడీని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినా.. ఇంతవరకూ ఆయన అక్కడికి వెళ్లలేదు. పైగా, స్థానికులను అణగదొక్కటానికి భద్రతాబలగాలు మరింతగా పెంచి అక్కడి ప్రజల్లో అగ్గిరాజేశారు. దీనికితోడు సీఎం అల్లుడు, మంత్రుల ఇండ్లపై దాడులు పెరిగిపోవటంతో.. బీరెన్ రాజీనామా చేయక తప్పలేదు. రెండేండ్లుగా కొనసాగుతున్న హింస మణిపూర్‌లో జాతిహింస చాలా కాలంగా తీవ్రమైన సమస్యగా మారింది.

## కాంగ్రెస్ కులగణన తప్పుల తడక

(మొదటి తరువాయి)

ఆందోళనలతో ఉన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీలు తదితర ప్రభుత్వ పథకాల్లో తమ వాటా తగ్గుతుందేమోనని వారు భయపడుతున్నారు. బీసీ డిక్లరేషన్ పేరిట కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసింది. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. బీసీలకు రూ. లక్ష కోట్ల బడ్జెట్ పెడతామనీ, సబ్ ప్లాన్ తీసుకొస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కాంగ్రెస్ పార్టీ చెప్పించింది. ఏడాది గడిచినా బీసీ డిక్లరేషన్ కోసం నయా పైసా కేటాయించలేదు. కొత్తగా బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్కో కార్పొరేషన్ రూ.50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చేసిన వాగ్దానం అమలుకు నోచుకోలేదు. 22 లక్షల మందిని బీసీ జాబితా నుంచి తొలగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను సైతం కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఉల్టా చోర్ కోత్వాల్‌కు డాంటే అన్నట్టు బీఆర్‌ఎస్‌ను విమర్శించడం ఆ పార్టీకే చెల్లిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శాసనసభ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ కేవలం 19 సీట్లు మాత్రమే ఇచ్చిందనీ, అసెంబ్లీ, పార్లమెంటుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి పైగా బీఆర్ఎస్ బీసీలకు సీట్లిచ్చిందని గుర్తు చేశారు.

## ఎంఐఎం ఎఫెక్ట్

(మొదటి తరువాయి)

దీంతో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాషాయపార్టీ ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నది. అయితే, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ పార్టీ ఏఐఎంఐఎం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ప్రభావాన్నే చూపింది. పతంగి పార్టీ రెండు స్థానాల్లో పోటీ చేయగా.. ఒక స్థానంలో ఆప్ మెజారిటీ తగ్గింది. ముస్లింలు అధికంగా ఉండే మరొక స్థానంలో ఓట్లు చీలిపోవ టంతో బీజేపీ సులువుగా విజయం సాధించగలిగింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి ఏఐఎంఐఎం పోటీ చేసింది. ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేదు. అయితే, ఈ పార్టీ పోటీ చేయటం మైనారిటీ ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీకి కలిసి వచ్చింది. మైనారిటీ ఓట్లను ఏఐఎంఐఎం చీల్చటం ద్వారా అది కాషాయపార్టీకి లాభాన్ని చేకూర్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులను బరిలో నిలిపింది. ఓఖ్లా నుంచి షిఫా ఉర్ రెహ్మాన్ ఖాన్, ముస్తాఫాబాద్ నుంచి తాహిర్ హుస్సేన్‌లను రంగంలోకి దింపింది. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ఏఐఎంఐఎం మూడో స్థానంలో నిలవగా.. కాంగ్రెస్‌ను నాలుగో స్థానానికి వెళ్లేలా చేసింది.

## అణు చట్టాల సవరణ

(మొదటి తరువాయి)

కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ ప్రకటన ఆ రెండు దేశాల అణు ఇంధన కంపెనీలకు ఉత్సాహాన్ని ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే వాటి ప్రాజెక్టుల విషయంలో గత పదిహేను సంవత్సరాలుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. చట్టపరమైన చిక్కులే దీనికి కారణం. 2015లో చేసిన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరికి ఈ నెల 1న బడ్జెట్ సమర్పణ సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటన పూర్తి భిన్నంగా ఉంది. మహారాష్ట్రలోని జైతాపూర్ వద్ద ఆరు ఈపీఆర్ 1650 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి 2009తో ఎలక్ట్రిసైట్ డి ఫ్రాన్స్ (ఈడీఎఫ్)తో అవగాహనా ఒప్పందం కుదిరింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కొవ్వూరులో ఆరు ఏపీ 1000 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్ కంపెనీ (డబ్ల్యూఈసీ)తో కూడా 2012లో ఎంఓయూ కుదిరింది. అయితే చట్టపరమైన అవరోధాల కారణంగా రియాక్టర్ల నిర్మాణం ముందుకు సాగలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అడుగు ముందుకు పడుతుందని చెబుతున్నారు. లక్ష్య సాధన కోసం ప్రైవేటు భాగస్వామ్యం తప్పనిసరి అని, అందుకే అణు ఇంధన చట్టాన్ని, అణు నష్టానికి సంబంధించిన పౌర బాధ్యతా చట్టాన్ని సవరించాలని నిర్ణయించామని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు విపత్తు సంభవించినప్పుడు జరిగే నష్టానికి బాధితులకు పరిహారం అందేలా చేయడం ఈ చట్టం ఉద్దేశం. అంతేకాక ఆ నష్టానికి ఎవరు బాధ్యత వహించాలో కూడా చట్టం నిర్దేశిస్తుంది. చట్టంలోని ఈ నిబంధనల కారణంగా విదేశీ కంపెనీలు మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి వెనుకాడుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అందుకే వీటిని సవరించాలని నిర్ణయించామని అంటోంది. 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2033 నాటికి ఐదు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (ఎస్ఎంఆర్)తో ఉత్పత్తి ప్రారంభించడానికి రూ.20,000 కోట్లు కేటాయించింది.

# భారతదేశ న్యాయ వ్యవస్థ అతి ప్రతిష్టవంతమైనది

(ఫిబ్రవరి 2025 మార్చిస్తు నుండి )

మన రాజ్యాంగాన్ని గుర్తు చేసు కున్నప్పుడు నేను వయసులో రాజ్యాంగం కన్నా పెద్దదాన్ని అని గుర్తుకువచ్చింది. అందుకే నేను గత నలభై ఏళ్ళకే పరిమితం కాకుండా రాజ్యాంగం అవతరించి గడిచిన 75 ఏళ్ళ కాలం గురించి వివరించేందుకు ప్రయత్ని స్తాను. న్యాయవాదిగా నేను జీవించింది, పని చేసింది రాజ్యాంగం పరిధిలోనే కాబట్టి నన్ను నేను రాజ్యాంగ ఆవిర్భావ కుమార్తెగా చెప్పుకోవడం అతిశయోక్తి కాబోదని భావిస్తున్నాను. నేను రాజ్యాంగాన్ని ఒక కవచం గా, ఒక కత్తిగా, ఒక శరణార్థి శిబిరంగా నా క్లయింట్ కోసమే కాదు, నా కోసం కూడా వాడుకున్నాను. కాబట్టి నా ఈ అవతరాలకు అతీతంగా రాజ్యాంగం మీద నాకు ఉన్న కొద్ది పాటి పరిశీలనలను మీతో పంచుకుంటాను. మొట్టమొదటగా మనం గుర్తించాల్సిన అంశం రాజ్యాంగం కేవలం ఒక లీగల్ దస్త్రం కాదు. అది రాజకీయ దస్త్రం కూడా. అందుకే మన రాజకీయ సంవిధానానికి రాజ్యాంగం కేంద్ర బిందువుగా ఉంటుంది. రెండవ అంశం ప్రతి ప్రజా రాజకీయ వివాదం రాజ్యాంగ పరమైన, న్యాయపరమైన వివాదమే. అందుకే న్యాయ వ్యవస్థలో కూడా రాజ్యాంగమే కేంద్ర బిందువుగా నిలుస్తుంది. భారత రాజ్యాంగం చట్టసభలు, కార్య నిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థల విధులు ఏమిటో స్పష్టం చేసింది. అయితే శాసనవ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థ చేసిన నిర్ణయాలను న్యాయ పరంగా వివేచించే అధికారం సుప్రీంకోర్టు, హైకోర్టులకు కల్పించింది. ఆ నిర్ణయాలు రాజ్యాంగ పరిధికి లోబడి లేకుంటే రాజ్యాంగ పరంగా ఆ నిర్ణయాలు చెల్లుబాటు కావని త్రోసిపుచ్చే అధికారాలనూ దఖలు పరిచింది. 1973లో కేశవానంద భారతి కేసులో ప్రభుత్వం చేసిన రాజ్యాంగ సవరణ రాజ్యాంగ మౌళిక స్వభావాన్ని ఉల్లంఘిస్తుంది కాబట్టి ఆ

సవరణ చెల్లుబాటు కాదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అందుకే భారతదేశ అతున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రపంచంలో కల్లా శక్తివంతమైనదిగా పరిగణిస్తారు. మహిళను అయినప్పటికీ లింగపరమైన వివక్షకు తావులేకుండా రాజ్యాంగం నాకు సరిసమాన హక్కులు కల్పించినందుకు గానూ నేను రాజ్యాంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ఉండలేను.

జడ్జీల నియామకాలు న్యాయవాదుల నుండి ఎంపిక ద్వారానే జరుగుతాయి కాబట్టి న్యాయవాద వృత్తి అతి శక్తివంతమైనది. రాజ్యాంగ సభలో కూడా న్యాయవాదుల ఆధిపత్యం ఉండడం మీరు గమనించే ఉ ంటారు. వాస్తవంగా కూడా, ఈ రోజుకీ, న్యాయవాదులే కోర్టుల పనితీరును మలచడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. కాబట్టి రాజ్యాంగ పరిణామ క్రమం న్యాయవాదులను విస్మరించలేదు. వివిధ సమస్యలను కోర్టు దృష్టికి తీసుకువచ్చేది ఈ న్యాయవాదులే. వాళ్ళు అనుసరించే వ్యూహాలు కోర్టులు వెలువరించే అంతిమ తీర్పులను ప్రభావితం చేస్తాయి. ఒక్కోసారి బార్ అసోసియేషన్లో సంబంధాలనో, కుటుంబ పరమైన సంబంధాలనో ఆధారం చేసుకుని కోర్టులలో అడుగుపెడుతారు. ఇది కోర్టుల లక్ష్యాన్ని సంక్లిష్టం చేస్తుంది, విమర్శలకు తావిస్తుంది. కోర్టుల తప్పొప్పులను లెస్సగా ఎంచగలిగిన వారు కోర్టు బయటి వ్యక్తులే. రాజ్యాంగ రూపకల్పనలో పాలుపంచు కున్న నాటి న్యాయవాదులకు, ఈ నాటి న్యాయవాదులకు పోలికే లేదు. స్వాతంత్రో ద్యమ నాయకులు ఒకసారి చట్ట సభలకు ఎన్నికయ్యాక చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే న్యాయవాదవృత్తిలో భాగంగా కోర్టులకి ఎక్కారు. కానీ ఇవాళ న్యాయవాద వృత్తిలో ఉండి ఎన్నిక ద్వారానో, నామినేట్ చేయబడడం ద్వారానో చట్ట సభలో అడుగు పెట్టినా న్యాయవాద వృత్తిని పూర్తిస్థాయిలో కొనసాగిస్తున్నారు. అలాగే మరో ఆందోళన కర అంశం ఏమిటంటే సుప్రీంకోర్టు, హై కోర్టు న్యాయమూర్తులుగా పని చేసినవారు పదవీ విరమణ చేయగానే అధికారపార్టీ ఇచ్చిన రాజకీయ పదవులను ఏమాత్రం తటపటాయింపులు, ఆలస్యం లేకుండా అంగీకరిస్తున్నారు. తద్వారా న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చేస్తు న్నారు. అంతేకాదు న్యాయమూర్తులుగా వాళు ఇచ్చిన తీర్పులలో నిజాయితీ ప్రశ్నార్థకంగా మారుతుంది. గతంలో ఇచ్చిన తీర్పులకు పదవీ విరమణ అనంతరం పొందిన పదవులకు మధ్య ఉన్న లంకె గురించి వివేచిస్తున్నారు. దీనికి పరిష్కారం ఒక్కటే. పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు లాభాపేక్షతో కూడిన పదవులుకాని, రాజకీయ సంబంధమైన నియామకాలు గానీ పొందడా నికి అనర్హులుగా నిషేదం విధించాలి. ఈ కొద్దిపాటి పరిశీలనలతో మన నైతిక లోకనీతి ఎంతగా వొంపులు తిరుగుతుందో గమనిద్దాం. అయితే రాజ్యాంగ నైతికతను మనం ఏ మేరకు అర్థం చేసుకున్నాం అనే దాన్ని బట్టి ప్రస్థుత నైతిక లోకనీతి ఏస్థితిలో ఉందో మనం అంచనాకు రాగలుగుతాం. దీనికి సమాధానం రాజ్యాంగ పీఠికలో దొరుకుతుంది. రాజ్యాంగ పీఠికయే మన భారతీయతా భావనను పట్టిస్తుంది. మన రాజ్యాంగం పనితీరు, న్యాయవ్యవస్థ పనితీరుల మధ్య సంతులనాన్ని అంచనా వెయ్యడానికి ఈ రెండూ రాజ్యాంగ పీఠికలో విలువలకు ఏ మేరకు కట్టుబడి ఉన్నాయనేదే గీటురాయి. మనం, ఈ దేశ పౌరులం రాజ్యం, అధికార అంగాలన్నీ రాజ్యాంగ నైతికతకు లోబడి పనిచేస్తున్నాయా లేదా అని అనునిత్యం గమనిస్తూ ఉండాలి. అంటే మౌళికంగా రాజ్యం చట్టానికి లోబడి వ్యవహ రించాలి, చట్టాల్ని దుర్వినియోగం చెయ్య కూడదు, అలాగే పౌరస్వేచ్ఛలు, హక్కులను కాపాడాలి. అయితే వివాదం ఏమిటంటే ఈ డెబ్బై ఐదేళ్ళ కాలంలో పౌర స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు మరింత ఇనుమడించాల్సింది పోయి చట్టాన్ని దుర్వినియోగం చెయ్యడం నానాటికీ ఎక్కువ కావడం చూడాల్సి వస్తోంది. సరే, ముందుగా మనం మొదటి నుండి మొదలు పెడదాం. తొలినాళ్ళలో కోర్టుల్లో వ్యవసాయ సంస్కరణలు, జమిందారీ విధానాల రద్దు అంశాల మీద ఇబ్బడిమబ్బడిగా వాజ్యాలు పడుతూ వచ్చేవి. భూసంస్కరణల చట్టాలు అన్నింటినీ కోర్టుల్లో సవాలు చేసారు. అదృష్టం ఏంటంటే రాజ్యాంగ ఆదేశిక సూత్రాలు భౌతిక వనరుల పంపిణీ ద్వారా సమాజంలో సమిష్టి ప్రయోజనాలను ఒనగూర్చడం రాజ్యం అనుసరించాల్సిన విధానం అని స్పష్టం చేస్తున్నాయి కాబట్టి ఈ దృష్ట్యా భూసంస్కరణల చట్టాలు చెల్లుబాటు అవుతాయని కోర్టులు తీర్పులు చెప్పాయి. అలాగే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆధిపత్య కులాలకు చెందిన వారు ఇది వివక్షను ఎదురు ప్రయోగించడంగా పేర్కొంటూ కోర్టుల్లో వందలాది వాజ్యాలు వేసారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చెయ్యడం ద్వారా సుప్రీంకోర్టు ఈ వివాదానికి తెరదించింది. ఓబిసిలకు కల్పించిన రిజర్వేషన్లను సుప్రీంకోర్టు సమర్థిస్తూనే ఇవి కూడా 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని నిర్దేశించింది.



ఇప్పటికీ పదోన్నతులలో రిజర్వేషన్ల అమలు అంశం రాజ్యాంగ సవరణ చేసినప్పటికీ పరిష్కారం
కాలేదు.

**బ్యాంకుల జాతీయకరణ అంశం భారత రాజ్యాంగ చరిత్రలో మైలురాయి వంటిది.**

రుస్తోమ్ కూపర్ కేసులో బ్యాంకుల జాతీయకరణ చట్టం చెల్లుబాటు అవుతుందని 1970లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఆర్థిక వ్యవస్థను సరళీకరించే పేరిట తిరిగి బ్యాంకులను ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. ఇది వేరే కథ. అలాగే ఆస్తి హక్కు వివాదాలూ కోర్టులకు ఎక్కాయి. ఈ వాజ్యాలన్నీ ఎక్కువలో ఎక్కువ ఎండోమెంట్ మత సంస్థలు వేసినవే. ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల నుండి తొలగించి 1978లో రాజ్యాంగపరమైన హక్కుగా మార్చారు. అన్నిటికన్నా రాజ్యాంగంలోని అతి కీలకమైన అధికరణం గమనం ఈ 75 ఏళ్ళలో ఎలా ఉన్నదో మీకు వివరించాలి. 'ఏ వ్యక్తి జీవితాన్ని గానీ, వ్యక్తిగత స్వేచ్ఛను గానీ చట్టబద్ధమైన పద్ధతులలో మినహా ఎలాంటి పరిస్థితులలోనూ తృణీకరించరాదు' రాజ్యాంగం అమలులోకి రావడంతో సమాంతరంగా జీవిత, వ్యక్తిగత స్వేచ్ఛలను ఏకపక్షంగా, నిరంకుశంగా హరించి వెయ్యడానికి వ్యతిరేకంగా పోరాటం మొదలయ్యింది. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు ఎ.కె.గోపా లను ప్రివెంటివ్ డిటెన్షన్ (పి.డి) చట్టం కింద అరెస్టు చేసారు. ఈ అరెస్టు తన జీవిత స్వేచ్ఛను హరిస్తుంది అని ఎ.కె.గోపాలన్ కోర్టులో సవాలు చేసారు. ఈ కేసును వాదించిన ప్రముఖ న్యాయవాది, దార్శనికుడు యం.కె. నంబియార్ 'ముందస్తు నిర్బంధంలోకి తీసుకునే చట్టం దానంతట అదే అరెస్టులకు అధికారం ఇవ్వదు. ఆ చట్టం రూపొందించిన అరెస్టు విధానం న్యాయబద్ధంగా ఉండాలే తప్ప ఏకపక్షంగా, నిర్బంధపూరితంగా ఉండకూడదు' అన్న అంశాన్ని లేవనెత్తాడు. సుప్రీంకోర్టు బాల్యావస్థ సందిగ్ధంతో, తన అధికారాలపై పూర్తి అవగాహనలేని దశలో ముందస్తు అరెస్టుకు అవకాశం కల్పించే చట్టం ఉన్నప్పుడు రాజ్యాంగం అటువంటి నిర్బంధం చెల్లుబాటును సమర్థిస్తుంది అని తీర్పు చెప్పింది. జీవించే హక్కు, స్వేచ్ఛలకు తగిలిన మొదటి ఎదురు దెబ్బ అంది. ఇంతలోగా 1975 రానే వచ్చింది. దేశంలో ఎమర్జెన్సీ విధించారు. జబల్పూర్ జిల్లా అదనపు మేజిస్ట్రేట్ ఎమర్జెన్సీ కాలంలో జీవించే హక్కును రద్దు చెయ్యవచ్చని తీర్పు ఇవ్వడంతో జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలను సంపూర్ణంగా తృణీకరించినట్లు అయ్యింది. మన రాజ్యాంగ చరిత్రలో ఎమర్జెన్సీ విధింపును అత్యంత దిగజారుడు చర్యగా భావించవచ్చు. జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నష్టాన్ని పూడ్చే విధంగా 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎమర్జెన్సీలో కూడా జీవించే హక్కును నిరాకరించడం అసాధ్యంగా చేసారు. న్యాయ ప్రక్రియ చేసిన పొరబాటును రాజకీయ ప్రక్రియ సరిదిద్దింది. అలాగే ఎ.కె. గోపాలన్ కేసులో జరిగిన అన్యాయాన్ని మేనకా గాంధీ కేసులో (1978) కోర్టులే సరిదిద్దాయి. విదేశీ పర్యటనకు అవసరమైన పాస్పోర్టు ఆమెకు జారీ చెయ్యడానికి ప్రభుత్వం నిరాకరించింది. విదేశాలకు ప్రయాణించే హక్కు పౌరుల ప్రాథమిక హక్కు కిందకు వస్తుంది, కాబట్టి అమలులో ఉన్న పాస్పోర్ట్ చట్టం ప్రకారం ఆమెకు పాస్పోర్ట్ ఇవ్వనిరాకరించడం చెల్లుబాటు కాదు, చట్టం న్యాయబద్ధంగా ఉండాలి అని కోర్టు తీర్పు చెప్పింది. 1980 మధ్య దశకం వరకూ కోర్టులు వెట్టి చాకిరీ కార్మికులు, నిర్మాణ రంగ కార్మికులు, హాకర్లు, పేవ్మెంట్ల నివాసితులు, అట్టడుగు వర్గాల హక్కుల సమస్యలను కోర్టులు పట్టించుకోలేదు. సామాజిక, ఆర్థిక హక్కులను అమలు చేసే కాలం అది. జబల్పూర్ జిల్లా అదనపు మెజిస్ట్రేట్ బదాబదలు చేసిన చట్టబద్ధతను సుప్రీంకోర్టు పునరుద్ధరించింది అని పరిశీలకులు పేర్కొన్నారు. అదే కాలంలో ఉవ్వెత్తున సాగిన మహిళా ఉద్యమాలకు ధన్యవాదాలు చెప్పుకోవాలి. మహిళల రక్షణకు సంబంధించిన అనేక అంశాలను కోర్టులు పరిష్కరించేందుకు పాటుబడ్డాయి. వరకట్న మరణాలను పథకం ప్రకారం చేసిన తీవ్రమైన నేరపూరిత హత్యలుగా పరిగణించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అత్తవారింట ఎదుర్కొనే గృహహింసకు వ్యతిరేకంగా మహిళలు ఈ రోజుల్లో కోర్టు గుమ్మం ఎక్కితే 'చట్టాన్ని దుర్వినియోగం చెయ్యొద్దు' అని సుద్దులు చెబుతున్నారు అంటే మహిళల ప్రాణాలంటే కోర్టులకు లెక్కలేదు, అదే

వరకట్న మరణం పాలయిన మహిళల కేసులు బెంచ్ ముందుకు వస్తే కోర్టులు ఆగ్రహావేశాలు ప్రకటిస్తున్నాయి. దీనిని బట్టి బ్రతికి ఉన్నవారికన్నా, శవాలతో 'డీల్' చెయ్యడం కోర్టుకు సౌకర్యంగా ఉందని భావించవచ్చునా. మన న్యాయశాస్త్రం మానవహక్కుల విషయంలో చాలా అధ్వాన్నంగా వ్యవహరి స్తుంది. భోపాల్ గ్యాస్ దుర్ఘటనలో బాధితుల హక్కులు నిరాకరించడం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. గడిచిన డిశంబరు నెలతో ఈ దుర్ఘటన జరిగి 40 ఏళ్ళు అయింది. న్యాయం అందించమన్న బాధితుల కోర్కె ఈ నాటికీ పరిష్కారం కాలేదు. మన న్యాయవ్యవస్థలో ఇది ఘోర వైఫల్యం. ఈ రోజు వరకూ యూనియన్ కార్బైడ్నుగానీ,



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఆ కంపెనీని 'టేకోవర్' చేసిన డౌకెమికల్స్నుగానీ, ఆ కంపెనీ బాధ్యులనుగానీ విచారణ చెయ్యలేదు. ఆ ప్రాంత భూగర్భ జలాలు విషతుల్యంగా మారాయి. యూనియన్ కార్బైడ్ ప్లాంట్ అంతిమ సంస్కారం కోసం ఎదురు చూస్తూ ఇంకా అదే ప్రదేశంలో నిలిచి ఉంది. బాధితుల, వాళ్ళ తరువాతి తరాల వారి ఆరోగ్యాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బాధితుల పరోక్షంలో అన్యాయమైన, అసహజమైన ఒప్పందాన్ని అంగీకరించడంలో సుప్రీంకోర్టు తన వైఫల్యానికి పూర్తి బాధ్యత వహించాలి. బాధితులకు న్యాయం చేకూర్చలేనందుకు కోర్టు క్షమాపణ కూడా అడగడం లేదు. తీర్పును సరిదిద్దే ప్రయత్నమూ చెయ్యడం లేదు. తాజాగా రాజ్యాంగంలోకి వ్యక్తిగత గోప్యత ఇంటర్నెట్ స్వేచ్ఛ వంటి కొత్త హక్కులు వచ్చి చేరాయి. పౌరులు ఏం ఆలోచిస్తున్నారు, ఏం మాట్లాడుతున్నారు, ఏం చేస్తున్నారో ప్రభుత్వం నిఘా పెట్టడం మన వ్యక్తిగత స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు వంటిది. వాక్స్వాతంత్రాన్ని అరికట్టేదానికి కేంద్ర ప్రభుత్వం బ్రాడ్ కాస్టింగ్ బిల్లు'ను తీసుకురానుంది. ప్రస్థుతం ఈ అంశం సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నది. కోర్టు ఎలా స్పందిస్తుంది అనేది ఎవరూ ఊహించే పరిస్థితిలేదు. (ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్లు సుప్రీంకోర్టుకు నివేదించడం తాజా పరిణామం – సం.ఎ) పరిపాలన, ప్రజాస్వామ్యం రెండూ అంకెల గారడీకి కుదించబడ్డాయి. 'రిసార్ట్' రజకీయాలు, పార్టీ ఫిరాయింపులు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయి. రాజ్యాంగం లోని పదవ షెడ్యూల్లో పొందుపరిచిన పార్టీఫిరాయింపుల నిరోధ చట్టం కాగితాలకే పరిమితం అయిపోయింది. ఓటుకు ఉండే పవిత్రత అపహస్యానికి గురవుతోంది. ఇక సమాఖ్య వ్యవస్థ గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. వివిధ రాష్ట్రాలకు జరిగే ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి పాల్గొనవచ్చా అసలుకి? నా ఉద్దేశ్యంలో కూడదు. అతను/ఆమె దేశానికి ప్రధాన మంత్రే కానీ ఒక పార్టీ నాయకుడు కాదు. కాబట్టి తన పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు. విషాదం ఏంటంటే రాజ్యాంగ విలువలకు ప్రస్థుతం అధికారంలో ఉన్న ప్రభుత్వానికి మధ్యన పూడ్చలేనంత అగాధం ఉన్నది. ఈ ప్రభుత్వం రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన భారతీయతా భావననే లోకువ కట్టేస్తుంది. రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన లౌకికతత్వా నికి కట్టుబడి ఉన్నవాళ్ళ మీద దేశద్రోహులు గాను, మైనార్టీలను బుజ్జగించేవాళ్ళుగానూ ముద్ర వేస్తోంది. భారత శిక్షాస్మృతిని ఈ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా దురుపయోగం చేస్తోంది. పౌరసత్వ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలియచెప్పినవారిని 'ఉగ్రవాదులుగా' పరిగణించి 'ఉపా' చట్టం కింద కేసులు కట్టింది. మత విద్వేషాలు రెచ్చగొట్టి అల్లర్లకు, గృహ దహనాలకు, లూటీలకు, హత్యలకు కారణమైన వాళ్ళు పెద్దమనుషుల్లా స్వేచ్ఛగా తిరుగుతున్నారు, ప్రభుత్వ విధానాలను విమర్శించిన వారు అక్రమ అరెస్టులకు గురవుతున్నారు. మసీదుల కింద హిందూ దేవాలయాలు ఉన్నాయా లేవా అని తేల్చడానికి తవ్వకాలకు అనుమతించడం ద్వారా కోర్టులు భారత రాజ్యాంగాన్ని కుళ్ళగించేదానికి అనుమతిస్తు న్నాం అన్న సోయలేకుండా ఉన్నాయి. కోర్టులు గతంలో తాము ఇచ్చిన తీర్పులకు కూడా కట్టుబడి ఉండడం లేదు. రాజ్యాంగం మౌలిక స్వభావంలోనే లౌకికతత్వం ఇమిడి ఉందని ఇవే కోర్టులు తీర్పు ఇచ్చాయి. బహుశా ఈ పరిణామాలన్నీ దృష్టిలో ఉంచుకునే ఒక వ్యాఖ్యాత 'ఈ దేశాన్ని అంతర్యుద్ధం దిశగా నడిపిస్తున్నామా' అని ప్రశ్నించాడు. ఏ లౌకిక తత్వాన్ని ఇరుసుగా సుప్రీంకోర్టు పరిగణిం చిందో తిరిగి అదే ఇరుసును నిలబెట్టాల్సిన పూర్తి బాధ్యత సుప్రీంకోర్టు మీదే ఉన్నది. ఈ మధ్యకాలంలో కార్యనిర్వాహక వర్గానికి, న్యాయవ్యవస్థకు మధ్యన ఆత్మీయ బంధం చిగురిస్తోంది. న్యాయవ్యవస్థ స్వయం ప్రతివత్తి నిలబెట్టుకోవడం కోసం కార్యనిర్వాహక వ్యవస్థతో దూరం పాటించాలనే ఉదాత్త లక్షాన్ని మసక బార్చేస్తున్నారు. ఇది ప్రజలకు ఎంత మాత్రం మేలు చేయదు. ఏది ఏమైనా రాజ్యాంగమే మనకు దిక్సూచి. కోర్టులు, మీడియా మరింత జాగరూకత పాటించక పోతే మితవాద ప్రభుత్వం రాజ్యాంగ మూల్యాంక విలువలను ఇసుక గూడుగా, సుప్రీంకోర్టు మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచే మరో దస్త్రంగా మర్చేస్తుంది. సుప్రీంకోర్టులో కూడా మితవాద పక్షం మొగ్గ తొడుగుతుంది. ఈ మధ్యనే పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హిందూత్వ, ఆర్థిక సరళీకరణల దత్తపుత్రుడిగా తేలిపోయాడు. ఈ నూతన మితవాదపక్షాన్ని అహింసా యుత పద్ధతులలో, రాజ్యాంగ విలువలతో పూర్వపక్షం చేసే నూతన శక్తులు కూడా ఎదిగి వస్తున్నాయి. ఎ.కె. గోపాలన్ కేసు మొదలుకుని సమాజంలోను, కోర్టులలోనూ ఛాందసత త్వానికి వ్యతిరేకంగా ప్రతిఘటనా శక్తులు క్రమంగా పుంజుకుంటున్నాయి. రాజ్యాంగం చిరస్థాయిగా నిలిచి ఉంటుంది. మహాత్మా గాంధీ నుండి ప్రేరణ పొందిన మార్టిన్ లూథర్ కింగ్ చెప్పినట్లు 'నైతిక లోకరీతి వొంపు సుదీర్ఘమైనది కాని అంతిమంగా అది న్యాయం వైపే మొగ్గి తీరుతుంది!'

## వెల్టూరు ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టి.మేఘారెడ్డి



పెద్దమందడి ప్రజా స్వేచ్ఛ 9. ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సీఎం ఎ.రేవంతరెడ్డి,రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కాలనీ డెవలప్మెంట్ కోసం నిధులు భాగంగా వెల్టూర్ ఎస్సీ కాలనీ లో అంబేత్కర్ చౌరస్తా లో సీసీ రోడ్ & డ్రైనేజీ పనులకు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డీ శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వెలటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు),మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కె.రామకృష్ణారెడ్డి, ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ. తమ్మల రఘుప్రసాద్, తాహసిల్దార్ ఎన్.సరస్వతి, మాజీ జెడ్పీటీసీ కొమ్ము వెంకటస్వామి,మాజీ ఎంపిటిసి.సి.వెంకటేశ్వర్లు,డి. రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, మాజీ సర్పంచ్ కుర్వ భాల్ చంద్రయ్య, ఉప్పరి రామచంద్రయ్య,మణిగిల్ల తిరుపతి రెడ్డి,దిండు వివేక్ సాగర్,దిండు రవి, మల్లికార్జున్,గుండెల అంజి, జిఎల్.అనంతరెడ్డి, జిఎల్.మహేశ్వరెడ్డి,వడ్డే శేఖర్,పట్నం సత్యన్న, డి.శేఖర్,చంద్రశేఖర్ రెడ్డి,గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి సాయం



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట, ఫిబ్రవరి 09

ఇటీవల రాజాపేట గ్రామంలో మరణించిన సీత విట్టలయ్య కుటుంబానికి ఆదివారం స్వాతి చికెన్ సెంటర్ నెమిల కేదారి నరేష్ గౌడ్ 50 కేజీ ల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రులు అదేపు ఉపేందర్, అదేపు గణేష్, నేమిలె రమేష్, ఐరెని నవీన్, పొట్టబత్తిని వెంకటేష్, పొట్టబత్తిని భద్రయ్య,అకిరెడ్డి ఆంజనేయులు,సట్టు నాని, గౌటే భాస్కర్,చెరుకు కర్ణకర్, పిండికూర మహేష్,పిండికూర చింటూ,దిడ్డి అవినాష్, ఎర్ర చిన్న, హైమద్,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## రాజపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖాముఖి.



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి రాజాపేట,ఫిబ్రవరి 09

రాజపేట మండల కేంద్రంలో ఎన్ కే కన్వెన్షన్ హాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాజపేట మండలానికి సాగునీరు అందించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నా ని, మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలో పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలను కొన్ని పార్టీలు అయోమయాన్ని గురి చేస్తున్నా యని రాజపేట మండలం ఒక క్రమశిక్షణగల నాయకత్వం తో ముందుకు వెళ్తున్నామని,ఏదేమైనా ఆలేరు అభివృద్ధి తన ఆకాంక్ష అని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "వనపర్తి కార్టూనిస్ట్ కు రాష్ట్ర స్థాయి క్యాష్ అవార్డు"



వనపర్తి.నేటి ప్రజా స్వేచ్ఛ

జీ వి ఆర్ కల్చరల్ పౌండేషన్ హైదరాబాద్, హాస్యానందం మాస పత్రిక సంయుక్తంగా గత నెలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వనపర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొండకింది శేషిరెడ్డి పాల్గొని, విజేతగా నిలిచి క్యాష్ అవార్డును గెలుచుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలలోని విద్యను కీర్తిస్తూ వేసిన కార్టూనులు ఈ పోటీలలో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 12వ తేదీ బుధవారం శ్రీత్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో నిర్వహించే ప్రత్యేక కార్యాక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపిక అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. వనపర్తికి చెందిన కళాకారుడికి ఈ బహుమతి రావడం గర్వించదగిన విషయం అని విజేత శేషిరెడ్డిని సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడు, ఉపాధ్యాయులు భైరోజు చంద్రశేఖర్, సేక్యానాయక్ , విజయభాస్కర్ రెడ్డి, బౌద్ధారెడ్డి, డా.శ్యాంసుందర్ ఆయనను అభినందించారు.

# అన్ని రాజకీయ పార్టీలు 56% స్థానిక సంస్థలలో సీట్లు ఇవ్వాలి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్:ఫిబ్రవరి 09 ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కటకం విజయకుమార్ అధ్యక్షతన మట్టవాడలో జరిగినది ముఖ్య అతిధిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల వాటా కోరకు మేమెంతో మాకంత బీసీలు సగం బిసిలకు సగం అనే బలమైన నినాదంతో పోరాటాలు చేయటం జరుగుతుంది ప్రస్తుతం జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జనగనణలో బిసి కుల గణన చేపట్టడం జరిగి బిసిల శాతం 46% రావడం జరిగిది గతంలో 52% నుండి 56% ఉన్నారని పలు రాజకీయ పార్టీలు sks సర్వే ద్వారా తెలుపడం జరిగింది రాష్టంలో బీసీల జనాభా తక్కువ రావడంతో రాష్టంలోని బిసి సంఘాలు బిసి కులసంగాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించటంతో వారు కులగననలో మేము సర్వే చేయించిన దాని ప్రకారం 90%నుండి 95% వరకు సర్వే రిపోర్ట్ వచ్చాయని సర్వే లో లెక్కకు రాని వారు 10% జనాభాలో బిసి కుటుంబాలు ఉంటాయని భావిస్తున్నాం కాబట్టి మరల సర్వే లో రానివారి వివరాలు సేకరించి పూర్తి సర్వే జరిపిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీలు చెప్పారని దాన

# రేపటినుండి రెండో విడత రైతు భరోసా?






హైదరాబాద్:ఫిబ్రవరి 09 ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ సర్కారు ఇటీవలే రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. వాటిని వేర్వేరుగానే అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయం తీసుకుంది. మండలానికి ఒక గ్రామం చొప్పున ముందుగా అర్హులు అందరికీ నాలుగు పథకాలు అందించాలని ప్రణాళికలు వేసుకుని సాధ్యం కాకపోవడంతో తేలికగా పూర్తయ్యే పథకాలను ముందుగా అమలు చేయాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. మిగిలిన వాటిని ఆ తర్వాతే పూర్తి చేయాలని నిర్ణయించి, జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. ఫిబ్రవరి తొలి వారంలో ప్రతి గ్రామానికి షెడ్యూల్ వేసి, వచ్చేనెల 31 వరకు అన్ని గ్రామాల్లోనూ పూర్తి చేయాలని ప్రణాళికలు వేసుకున్నారు. కానీ, పంచాయతీ ఎన్నికల నిర్వహణ,ఒక్కో గ్రామంలో పథకం అమలు వంటి వాటితో సమయం వృథా అవుతుందని, దీంతో నాలుగు పథకాల అమలు అంత తేలికగా కావని అధికారులు భావిస్తున్నారు. ఈ కారణంతోనే ఆ నాలుగు పథకాల్లో తొలుత నేరుగా అర్హుల అకౌంట్లకు నిధులు జమ చేసే వాటిని పూర్తి చేయాలని సర్కారు నిర్ణయించింది.ఇప్పటికే రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన అర్హుల డేటా సర్కారు వద్ద స్పష్టంగా ఉంది. సాగుకు పనికిరాని భూము లు రెండున్నర లక్షల ఎకరాలుగా అధికారులు గుర్తించారు.ఆ తర్వాత ఆ సర్వే నంబర్లను బ్లాక్ చేశారు.ఆ తర్వాత మిగిలిన కోటి 50 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చేందుకు అధికారులు సర్కారుకు ప్రతిపాదనలు చేశారు. ముందుగా అనుకున్నట్లు ఒక్కో గ్రామానికి కాకుండా అప్పట్లో చెల్లించినట్లుగానే ఎకరాల చొప్పున విడతల వారీగా ఇవ్వాలని సర్కారు నిర్ణచించింది.ఇటీవల ఒక ఎకరా వరకు ఉన్న సుమారు 17 లక్షల మంది రైతులకు నిధులను జమ చేసింది ప్రభుత్వం. రేపు లేదా ఎల్లుండి ఫిబ్రవరి 10 లేదా 11న రెండు ఎకరాల వరకు ఉన్న వారికి ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వనుంది.అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో సర్కారు భూములు లేని వ్యవసాయ కూలీల గణాంకాలను కూడా ప్రభుత్వం తేల్చి,వారి బ్యాంక్ ఖాతాల నంబర్లను సైతం తీసుకుంది. అర్హులకు ఏక కాలంలో నిధులు జమ చేయాలని నిర్ణయించింది. మరోవైపు,రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా జరగనుంది. ఆన్‌లైన్‌లో రేషన్ కార్డుల వివరాలను తాజాపర్చు తుంటారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఏడాది పాలనలో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్:ఫిబ్రవరి 09 ప్రజా స్వేచ్ఛ

1. రైతు రుణమాఫీ
2. ఉచిత విద్యుత్ 200 యూనిట్లు
3. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం.
4. గ్యాస్ సబ్సిడీ
5. రైతు భరోసా
6. BC కమీషన్ ఏర్పాటు
7. కులగణన
8. రైతు కమీషన్ ఏర్పాటు
9. విద్యా కమీషన్ ఏర్పాటు
10. వైశ్య కార్పొరేషన్
11. రైతు కూలీలకు రైతు భరోసా
12. సన్న వడ్లకు 500 బోనస్
13. సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు
14. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.
15. గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము.
16. SC వర్గీకరణ పూర్తి చేశాము.
17. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.
18. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము.
19. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.
20. జయ జయహే తెలంగాణ అధికారిక గేయం.
21. తెలంగాణ కవులు కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం.
22. గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన
23. సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచినం.
24. సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.
25. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం.
26. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం.
27. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము
28. ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం.
29. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.
30. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నాం.
31. RoFR పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
32. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
33. అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.
34. ఉద్యోగ నియామకాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాము.
35. తెలంగాణ రాష్ట్రంలో సన్న వడ్లు పదేళ్ళ కంటే ఎక్కువగా పండించాము.

# భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి

హైదరాబాద్:ఫిబ్రవరి 09 ప్రజా స్వేచ్ఛ

భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను, గ్యారంటీలను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ..' తరహా విధానాలను ఉమ్మడిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు.

–ప్రఖ్యాత మలయాళీ దినపత్రిక మాతృభూమి వారు తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన "మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్" సదస్సు (లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొని, ప్రసంగించారు. అలాగే, మాతృభూమి ఎడిటర్ మనోజ్ కె.దాస్ గారు, కొందరు సభికులు ముఖాముఖి అడిగిన ప్రశ్నలకూ ముఖ్యమంత్రి గారు సమాధానాలిచ్చారు.

– "దశాబ్దాలపాటు కుటుంబ నియంత్రణ విధానాలు పాటించి, మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసే స్థితిలో దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయి. అలాంటిది ఇప్పుడు జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షిస్తున్నారా?

– ప్రపంచంలోనే అత్యుత్తమంగా రాష్ట్రాన్ని నిలబెట్టేలా తెలంగాణ రైజింగ్ నినాదంతో సమగ్ర, సమ్మిళిత అభివృద్ధి కార్యాచరణ తీసుకున్నాం. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను ఇప్పటికే అమలు చేస్తున్నాం.

– అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారుతోంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్రానికి రూ.1.82 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి.

– పారిశ్రామిక రంగం అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు సంక్షేమాన్నీ సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. ముఖ్యంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.

– దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం.

– సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలుకు పూనుకున్న తొలి రాష్ట్రం కూడా తెలంగాణే. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఫిబ్రవరి 4వ తేదీని ఏటా 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'గా జరుపుకుంటాం. జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వనరులు సమకూర్చుతాం.

– సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. తలసరి ఆదాయంలోనూ ప్రథమ స్థానంలో ఉన్నాం.

– తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా? మరి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అండగా ఎందుకు ఉండటం లేదు? ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఎందుకు మద్దతుగా నిలవడం లేదు?" అని ముఖ్యమంత్రి గారు ప్రశ్నించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

-కోట్ల వాసుదేవ్
- కొర్ర లక్ పతి నాయక్



ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 09 గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి

బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మరియు బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కోట్ల వాసుదేవ్ అన్నారు మహేష్ రెడ్డి,మల్లారెడ్డి అనే వ్యక్తులు బీసీలను కించపరిచే విధంగా కామెంట్లు చేశారన్నారు. వారిపై ఆదివారం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఆయన మాట్లాడుతూ బీసీలను అణచివేయాలని చూస్తే సహించేది లేదన్నారు గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోర్ర లక్పతి నాయక్ మాట్లాడుతూ రాజకీయ చైతన్యంతో ముందుకు సాగుతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీల స్ఫూర్తిని దెబ్బతీసేందుకే కొందరు కుట్రలు చేస్తున్నారన్నారు కించపరిచే విధంగా కామెంట్లు చేస్తున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.రాబోయేది తెలంగాణలో బహుజన రాజ్యమే అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



ప్రజా స్వేచ్ఛ ఫిబ్రవరి 09 రామన్నపేట ప్రతినిధి

రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తిని నరేష్ కుమారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ ఎమ్మెస్ గార్డెన్ లో జరగగా ఆ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య మాజీ ఎంపీటీసీ సాల్వేర్ అశోక్ జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్ కే చాంద్ నాయకులు బత్తుల వెంకన్న పులిపలుపుల వీరస్వామి కోయగూరి వెంకటేష్ మారోజు అనంత చారి బత్తిని మహేష్ ఆవుల శ్రీధర్ బుర్ర శ్రీశైలం గుజ్జల సంజీవరెడ్డి నల్ల సైదులు ఎండి మోసబ్ చిత్ర కంటి స్వామి ఎండి అంజాద్ నాగరాజు అశోక్ ప్రదీప్ శ్రీను సాయి లింగస్వామి మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

## పట్టుచీర ఫంక్షన్ లో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



పెద్దమందడి 09 ప్రజా స్వేచ్ఛ

వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలో,పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెద్దమందడి మండలంలో వాకిటి రాకేష్ సాగర్ మేనకోడలు పట్టుచీర ఫంక్షన్ కు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పాల్గొన్నారు.అనంతరం పెద్దమందడి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారితో మాట్లాడి ఫోటో దిగారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కె.రఘుపతి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వేణు యాదవ్, పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షుడు సేనాపతి,పార్టీ ఉపధ్యక్షుడు జంగం రమేష్,కుమార్ యాదవ్,అధికారి ప్రతినిధి సింగిరెడ్డి కురుమూర్తి,పల్లె రాములు, పురుషోత్తం రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ వెలటూరు గ్రామ అధ్యక్షుడు మలక్ సురేష్,గోవర్దన్ రెడ్డి,ఆంజనేయులు,రాఘవర్ధన్ రెడ్డి,రాములు సాగర్, నాగభూషణం,ఇటీకెల గోవర్దన్, మౌగిలయ్య,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బిజినెస్

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలోనే బిల్ పేమెంట్ ఫీచర్..!



మెటా యాజమాన్యంలోని వాట్సాప్ త్వరలో తన ప్లాట్‌ఫామ్‌లో 'బిల్ పేమెంట్' ఫీచర్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని ఆండ్రాయిడ్ అథారిటీ నివేదిక పేర్కొంది. ఈ ఫీచర్ కేవలం భారతీయ వినియోగదారుల కోసం ఉద్దేశించి రూపొందించారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా తమ యూజర్లకు వాట్సాప్ మరింత రిచ్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగా ఈ ఫీచర్‌ను రూపొందించారని తెలుస్తుంది. వాట్సాప్ ద్వారా ఇకపై ప్రజలు తమ యుటిలిటీ బిల్లులను చెల్లించే సదుపాయం ఉంటుంది. భారతదేశంలోని 500 మిలియన్లకు పైగా వాట్సాప్ యూజర్లకు ఇది చాలా పెద్ద అప్‌డేట్ అని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ యూజర్ల లేటెస్ట్ బీటా వెర్షన్‌లో పరీక్షల దశలో ఉంది.వాట్సాప్ బిల్ పేమెంట్ ఫీచర్ ద్వారా యూజర్లు విద్యుత్ బిల్లులు, మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్‌లు, ఎల్‌పీజీ గ్యాస్ చెల్లింపులు, వాటర్ బిల్స్, అద్దె చెల్లింపులు, ల్యాండ్‌లైన్ బిల్లులు వంటి చెల్లింపులను వాట్సాప్ యాప్ ద్వారానే చేసే సౌలభ్యం ఉంటుంది. ముఖ్యంగా సాధారణ స్థాయి వినియోగదారులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా ఈ బిల్ పేమెంట్ ఫీచర్ రూపొందించారని నిపుణులు వివరిస్తున్నారు. వినియోగదారుల కోసం వాట్సాప్‌లో ఈ ఫీచర్ అందరికీ అందుబాటులోకి వచ్చే సమయానికి బిల్లు పేమెంట్స్ మరిన్ని ఫీచర్స్ అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి వాట్సాప్ భారతదేశంలోని తన వినియోగదారులను యూపీఐ ద్వారా కాంటాక్ట్‌లకు డబ్బు పంపడానికి, వ్యాపారాలకు చెల్లింపులు చేయడానికి అనుమతిస్తుంది. వాట్సాప్ కొత్త బిల్ చెల్లింపు వ్యవస్థ ఫీచర్ ఈ సేవలకు పొడిగింపుగా భావిస్తున్నారు. ఈ కొత్త ఫీచర్ ఎప్పుడు ప్రారంభిస్తారో? స్పష్టంగా తెలియరాలేదు. ఈ కొత్త ఫీచర్ 2025 చివరి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇటీవల వాట్సాప్ పే యూజర్ ఆన్ బోర్డింగ్ పై పరిమితిని ఎత్తివేసింది. దీంతో భారతదేశంలోని 500 మిలియన్ల కంటే వినియోగదారులకు వాట్సాప్ ఆర్థిక సేవలను అందించగలదు.

## రెండు వేలకుపైగా పెరిగిన గోల్డ్.. వెండి ధర ఎలా ఉందంటే..




దేశవ్యాప్తంగా (ఆదివారం) బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో (ఫిబ్రవరి 9, 2025న) ఉదయం 6.23 గంటల నాటికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం చూస్తే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 86,670గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 79,450కు చేరుకుంది. ఈ క్రమంలో గత 8 రోజుల్లో బంగారం ధరలు దాదాపు రెండు వేల రూపాయలకుపైగా పెరిగాయి.ఇదే 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర ఫిబ్రవరి 1న రూ. 84,490గా ఉంది. ఇక వెండి రేట్ల విషయానికి వస్తే గత 8 రోజుల్లో కూడా ఇవి హెచ్చుతగ్గులకు లోనవుతూ ఒకే స్థాయికి వచ్చాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 99,500 ఉండగా, ఫిబ్రవరి 1న కూడా వెండి రేటు ఇదే స్థాయిలో ఉంది. అంతేకాదు పుత్తడి ధరలు భవిష్యత్తులో లక్ష రూపాయలకు చేరుతాయని నిపుణులు చెబుతున్నారు.పడిపోయిన వ్యాపారం.. ఈ క్రమంలో బంగారం ధర క్రమంగా పెరగడం వల్ల గత ఎనిమిది రోజుల్లో తమ వ్యాపారం 25 శాతం పడిపోయిందని పలువురు వ్యాపారులు అన్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో కష్టమర్ల రాక బాగానే ఉంది. కానీ ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారు ఆభరణాలకు బదులు, అనేక మంది 18 క్యారెట్ల బంగారు ఆభరణాల వైపు మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రస్తుతం బంగారం ధరల పెరుగుదల ట్రెండ్ కొనసాగుతుందని అన్నారు. దీనికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులతోపాటు దేశీయ అంశాలు కూడా కారణాలుగా ఉన్నాయన్నారు.

**14 క్యారెట్ గోల్డ్..**

క్యారెట్ తక్కువగా ఉంటే ఆభరణాలు దృఢంగా ఉంటాయంటున్నారు వ్యాపారులు. అందువల్ల నగల వ్యాపారులు కొత్త, ఆధునిక డిజైన్లతో తక్కువ క్యారెట్ బంగారు ఆభరణాలను తయారుచేస్తున్నారు. 18, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలకు హాల్‌మార్క్ ఉంటుంది. ఇదే క్రమంలో పలు వ్యాపారులు 14 క్యారెట్ల బంగారు ఆభరణాలను కూడా ప్రవేశపెడుతున్నారు. దీని వల్ల కూడా 18 క్యారెట్లు, 14 క్యారెట్ల బంగారు ఆభరణాలపై ప్రజల్లో మక్కువ పెరుగుతోంది.

## ఓలా నుంచి మరో కొత్త స్కూటర్.. ఒక్కసారి ఛార్జ్‌తో 320 కి.మీ దూరం!



ఓలా ఎలక్ట్రిక్ తన కొత్త థర్డ్ జనరేషన్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను శుక్రవారం జనవరి 31న విడుదల చేసింది. తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ, కంపెనీ కొత్త శ్రేణితో కూడిన శక్తివంతమైన మోడల్ స్కూటర్‌ను విడుదల చేసింది. కంపెనీ ఈ పోర్ట్‌ఫోలియోలో మొత్తం నాలుగు వేరియంట్లు ఉన్నాయి. దీని ప్రారంభ ధర రూ. 79,999. దీనితో పాటు, ఓలా తన ఫ్లాగ్‌షిప్ ఎలక్ట్రిక్ స్కూటర్ S 1 ప్రో ప్లస్‌ను కూడా విడుదల చేసింది. ఇది డ్రైవింగ్ రేంజ్ పరంగా దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ స్కూటర్‌గా మారింది. ఈ ఫ్లాగ్‌షిప్ మోడల్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 320 కి.మీ. వరకు ప్రయాణించగలదని కంపెనీ పేర్కొంది.ఈ లాంచ్ గురించి కంపెనీ యజమాని భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ, కొత్తగా విడుదల చేసిన మూడవ తరం స్కూటర్‌ను అనేక ప్రధాన మార్పులతో మార్కెట్లోకి విడుదల చేసినట్లు తెలిపారు.

## ఐపీఎల్ జట్లకు బీసీసీఐ బిగ్ షాక్.. ఇకపై వాటిని వాడొద్దంటూ హెచ్చరికలు..



ఐపీఎల్ ప్రారంభానికి దాదాపు ఒకటిన్నర నెలల ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తన రాష్ట్ర క్రికెట్ సంఘాలకు ఓ కఠినమైన సూచనను ఇచ్చింది. ఐపీఎల్ కోసం కేటాయించిన మైదానాలను లెజెండ్స్ లీగ్, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మొదలైన వాటికి అందుబాటులో ఉంచకూడదని బీసీసీఐ రాష్ట్ర సంఘాలను హెచ్చరించింది. ఐపీఎల్ జట్లకు బీసీసీఐ కూడా పెద్ద దెబ్బ వేసింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రకారం, ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా ప్రాక్టీస్ కోసం మైదానాలు కేటాయించదు. ఈ మేరకు బీసీసీఐ రాష్ట్ర క్రికెట్ సంఘాలకు ఈ-మెయిల్ కూడా పంపింది.రాష్ట్ర క్రికెట్ సంఘాలకు

**బీసీసీఐ ఈ-మెయిల్..**

ఈ విషయంపై బీసీసీఐ రాష్ట్ర క్రికెట్ సంఘాలకు ఈ-మెయిల్ పంపింది. మైదానం, అవుట్ ఫీల్డ్ శుభ్రంగా ఉండాలని బీసీసీఐ ఈ-మెయిల్‌లో పేర్కొంది. అయితే, ఇప్పటికే షెడ్యూల్ చేసిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లకు ప్రధాన స్క్వేర్, అవుట్‌ఫీల్డ్‌ను ఉపయోగించుకోవచ్చని బీసీసీఐ కూడా తెలిపింది. కానీ, ఐపీఎల్ జట్లు, లెజెండ్స్ లీగ్, స్థానిక మ్యాచ్‌లు, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మొదలైన వాటి ప్రాక్టీస్ సెషన్‌లకు మైదానాలను ఉపయోగించడం నిషేధించింది.

**IPL 2025 మ్యాచ్‌లు ఈ ప్రదేశాల్లోనే..**

'ఐపీఎల్ 2025 మ్యాచ్‌ల పిచ్, అవుట్‌ఫీల్డ్‌ను మంచి స్థితిలో నిర్వహించడం అవసరం' అని బీసీసీఐ తన ఆదేశాలలో పేర్కొంది. వేదికలు ప్రధానంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ , కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ , ఉత్తర ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ , రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ముంబై క్రికెట్ అసోసియేషన్ , గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ , తమిళనాడు క్రికెట్ అసోసియేషన్ ల్లోనే జరుగుతుంటాయి.

**ఐపీఎల్ జట్లకు భారీ షాక్..**

బీసీసీఐ ఈ కఠినమైన సూచన తర్వాత, ఐపీఎల్ జట్లకు అతిపెద్ద షాక్ తగిలింది. ఐపీఎల్ 2025 మార్చి 21 నుంచి ప్రారంభం కానుంది. గతంలో, ఐపీఎల్ జట్లు వారి వారి మైదానాల్లో ప్రాక్టీస్ చేసేవి. కానీ, బీసీసీఐ వారి మొత్తం ఆటను చెడగొట్టింది. ఇప్పుడు భవిష్యత్తులో ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారో మనం చూడాల్సి ఉంటుంది.


**ఫైనల్ మే 25న..**

ఐపీఎల్ 2025 పూర్తి షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. కానీ, ప్రధాన తేదీలు వెల్లడయ్యాయి. మొదటి మ్యాచ్ మార్చి 21న, ఫైనల్ మే 25న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతాయి. కాగా, రెండు ప్లే-ఆఫ్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరుగుతాయి.

# స్పోర్ట్స్

## కటక్ వన్డేలో రోహిత్ సెంచరీ..

### 16 నెలల తర్వాత తుఫాన్ ఇన్నింగ్స్



26వ ఓవర్లో ఆదిల్ రషీద్ పై రోహిత్ శర్మ సిక్స్ కొట్టాడు. దీంతో హిట్‌మ్యాన్ 76 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఇది అతని వన్డే కెరీర్‌లో 32వ సెంచరీగా నిలిచింది. అతను కేవలం 30 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. 16 నెలల తర్వాత రోహిత్ వన్డేలో సెంచరీ సాధించాడు. అతను తన చివరి సెంచరీని 2023 అక్టోబర్ 11న ఆఫ్ఘనిస్తాన్‌పై సాధించాడు.2023 క్రికెట్ ప్రపంచ కప్ సందర్భంగా ఢిల్లీలో ఆఫ్ఘనిస్తాన్‌పై 84 బంతుల్లో 131 పరుగులు చేసిన తర్వాత రోహిత్ చేసిన తొలి వన్డే సెంచరీ ఇదే కావడం గమనార్హం. ఇది రోహిత్ కు 32వ వన్డే సెంచరీ కాగా, ఇది ఆల్ టైమ్ జాబితాలో మూడో స్థానంలో ఉంచేలా చేసింది. తొలి రెండు స్థానాల్లో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ ఉన్నారు.ఈ మ్యాచ్ ప్రారంభంలోనే రోహిత్ వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన రెండవ ఆటగాడిగా నిలిచాడు. మ్యాచ్‌కు ముందు అతను క్రిస్ గేల్‌తో 331 సిక్సర్లతో సమం చేశాడు. భారత జట్టు ఛేజింగ్‌లో రెండవ ఓవర్‌లో గస్ అట్కిన్సన్‌ను మిడ్‌వికెట్‌పై సిక్స్ బాదడం ద్వారా వెస్టిండీస్ ఓపెనర్‌ను రోహిత్ శర్మ అధిగమించాడు.

## కటక్ వన్డేలో భారత్ ఘన విజయం.. సిరీస్ మనదే

రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌ను ఓడించింది. దీంతో, భారత జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 2–0 తేడాతో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. కటక్‌లోని బారాబాటి స్టేడియంలో ఆదివారం ఇంగ్లాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.భారత కెప్టెన్ రోహిత్ శర్మ 119 పరుగులు చేసి తన 32వ వన్డే సెంచరీని సాధించాడు. శుభమన్ గిల్ 60 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా 3 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్ తరపున జో రూట్ 69, బెన్ డకెట్ 65 పరుగులు చేశారు. జేమీ ఓవర్టన్ 2 వికెట్లు పడగొట్టాడు. మూడో వన్డే ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.





## బాలీవుడ్ బాటలో కృతి శెట్టి

ఉప్పెన' చిత్రం ద్వారా తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టిన కృతి శెట్టి ఆ చిత్రం బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించడంతో వరుస అవకాశాలు చేజిక్కించుకున్నారు. ఆ తర్వాత ఆమె నటించిన 'బంగార్రాజు', 'శ్యామ్ సింగరాయ్' చిత్రాలు కూడా విజయవంతమయ్యాయి. ఆ తర్వాత ఈ అమ్మడు నటించిన చిత్రాలు డిజాస్టర్‌గానే మిగిలిపోయాయి. దీంతో కృతికి టాలీవుడ్‌లో అవకాశాలు కరవై పోయాయి. దీంతో ఆమె కోలీవుడ్ బాట పట్టారు. అక్కడ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే బాలీవుడ్ ఆఫర్ ఆమె తలుపు తట్టిందనే మాట వినిపిస్తోంది. ఓ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించే భారీ చిత్రంలో కథానాయికగా కృతికి అవకాశం దక్కిందని కొన్నాళ్ల క్రితం ప్రచారం జరిగింది. అయితే బాలీవుడ్‌లో ఆమెకు వచ్చింది హీరోయిన్ అవకాశం కాదు, ఓ స్పెషల్ సాంగ్ కోసమే ఆమెను సంప్రదించార ని తాజాగా కోలీవుడ్ మీడియా వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వస్తే తప్ప ఇందులో వాస్తవం ఏమిటనేది తెలియదు.



## నో కాంప్రమైజ్ అంటున్న సాయి పల్లవి

సాయి పల్లవి.. ఇది పేరు కాదు.. బ్రాండ్. మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడం కాదు.. తన వల్లే సినిమాలు ఆడే స్థాయికి ఎదిగారు సాయి పల్లవి. కెరీర్ మొదట్నుంచీ తనదైన దారిలోనే వెళ్తున్నారు కానీ కమర్షియల్ సినిమాల కోసం తనను తాను మార్చుకోలేదు ఈ బ్యూటీ.ఇప్పటికీ పర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలే చేస్తున్నారు. ఫిదా నుంచి మొదలు పెడితే.. ఇప్పటి వరకు సాయి పల్లవి చేసిన సినిమాలన్నీ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలే. మధ్యలో ఎంసిఏ మాత్రమే రొటీన్ కమర్షియల్ సినిమా.ఆ తర్వాత మళ్లీ అలాంటి పాత్రల జోలికే వెళ్లలేదు ఈ భామ. గతేడాది అమరన్‌లో శివకార్తికేయన్‌కు ధీటుగా నటించారు పల్లవి.. తాజాగా తండేల్‌లోనూ చైతూను డామినేట్ చేసి బ్లాక్ బస్టర్ అందుకున్నారు.తండేల్‌కు ఇంత క్రేజ్ రావడానికి చైతూతో పాటు సాయి పల్లవి కూడా మేజర్ రీజన్. అలాగే హిందీలో రామాయణ్ సినిమాలో సీతగా నటిస్తున్నారు ఈ భామ. 2026, 2027 దీపావళికి ఈ రెండు భాగాలు రానున్నాయిదీని బట్టి మరో రెండు మూడేళ్ళ వరకు కూడా సాయి పల్లవిని రొటీన్ కమర్షియల్ సినిమాల్లో చూడటం కష్టమే. మొన్న సందీప్ వంగా కూడా తండేల్ వేడుకలో ఇదే చెప్పారు. ఆమె గురించి కొన్ని విషయాలు కూడా పంచుకొన్నారు.

## గార్జియస్ లుక్‌లో ప్రగ్యా జైస్వాల్!



ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ సరసన ఛాన్స్ వచ్చింది. బాలయ్య సరసన అఖండ సినిమాలో నటించి మొదటిసారి బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకొంది ఈ ముద్దుగుమ్మ. అయితే ఈ సినిమా హిట్ అయినా కానీ ఈ అమ్మడుకు ఊహించిన రేంజ్‌లో అవకాశాలు రాలేదనే చెప్పాలి. ఇక రీసెంట్‌గా ఈ చిన్నది డాకు మహారాజ్ సినిమాతో మరోసారి అభిమానులను పలకరించింది.ఈ మూవీ కూడా మంచి హిట్ అందుకుంది. అయినా కూడా ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రావడం లేదని సమాచారం. అయితే డాకు మహారాజ్ సక్సెస్ ఎంజాయ్ మూడ్‌లో ఉన్న ప్రగ్యా వరస ఫొటోషూట్స్‌తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ మరోసారి బ్రౌన్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో నెటిజన్స్‌కు చెమటలు పట్టించింది. బ్రౌన్ కలర్ స్కట్ ధరించి ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇందులో ప్రగ్యా చూడటానికి చాలాఅందంగా, సింపుల్‌గా కనిపిస్తుంది.హాట్ హాట్‌గా చూస్తూ..తన గ్లామర్‌తో అందాల ట్రీట్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఇవి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి



## ఆ క్రెడిట్ ఆయనకు దక్కాల్సిందే..

కాలికి చిన్న గాయమై రష్మిక కాస్త రెస్ట్‌లో ఉన్నారు. దాంతో శనివారం జరిగిన 'పుష్ప 2 ది రూల్' థ్యాంక్స్ మీట్‌కు హాజరుకాలేకపోయింది. దీంతో చిత్రబృందాన్ని ఉద్దేశించి నేషనల్ క్రష్ రష్మిక ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. 'శనివారం జరిగిన పుష్ప 2 థాంక్యూ మీట్‌లో నేను పాల్గొనలేకపోయా. కాకపోతే నేడు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. సుకుమార్ సర్, అల్లు అర్జున్, మైత్రి మూవీ మేకర్స్ సంస్థకు థాంక్యూ. మీరెంతో శ్రమించి మాకు ఇలాంటి మాస్టర్‌పీస్‌ను అందించినందుకు ఒక ప్రేక్షకురాలిగా ధన్యవాదాలు. అలాగే, శ్రీవల్లి గా చెప్పాలంటే మీకు ఎప్పటికీ నా హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమాని తెరకెక్కించడంలో అన్ని విబాగాలు అద్భుతంగా వర్క్ చేశాయి. ఈ ప్రయాణంలో నన్ను భాగం చేసినందుకు, నాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ప్రత్యేకమైన రోల్ ఇచ్చినందుకు థాంక్యూ" అని ఆమె పేర్కొన్నారు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప: ది రైజ్'కు కొనసాగింపుగా 'పుష్ప: 2 ది రూల్' వచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. రష్మిక కథానాయిక. ఈ సినిమా గత డిసెంబరులో విడుదలై భారీ హిట్ అయింది. ఈ నేపథ్యంలోనే చిత్ర బృందం శనివారం రాత్రి హైదరాబాద్‌లో థ్యాంక్స్ మీట్‌ను ఏర్పాటు చేసింది. "ఈ సినిమా పోస్టర్‌పై నా బొమ్మ చూసుకున్న ప్రతిసారీ ఎంత అదృష్టమో అనిపిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్ వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. దర్శకుడు సుకుమార్ ఓ విజయంలోని క్రెడిట్‌ను తాను తీసుకోకుండా అందరికీ పంచేస్తుంటాడు. కానీ, నిజంగా ఈ విజయంలోని పూర్తి క్రెడిట్ తనకే సొంతం" అని అన్నారామె.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492